రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఎమ్మెల్సీ కోదండరాంకు లక్ష్మారెడ్డి సన్మానం

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: తెలంగాణ శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాంను టీజేఎస్‌పార్టీ నాయకులు సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జనసమితి పార్టీ అధ్య క్షులు ప్రొఫెసర్ కోదండరాంను ఎమ్మెల్సీగా ఎంపిక చేయగా గవర్నర్ ఆమోదంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్‌కు చెందిన టీజేఎస్‌పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మారం లక్ష్మారెడ్డి తో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్సీ కోదండరాంను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అంద జేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కోదండరాంను సన్మానిస్తున్న లక్ష్మారెడ్డి

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) : మొయినాబాద్ ఫైర్ ఫ్యాక్స్ స్పోర్ట్స్ అండ్ రీసెర్చ్ కాంప్లెక్స్‌లో కీ.శే. గ్రాండ్ మాస్టర్ మల్లేష్‌యాదవ్ మెమోరియల్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో షాద్‌నగర్ యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్‌కు చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కటాస్ మరియు స్పెరింగ్ టీం కటాస్ విభాగాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సుధాకర్, సీనియర్ మాస్టర్ సాధిక్‌పాషా, నర్సింలు, సాయినాథ్, నరేందర్ నాయక్, ఉత్తేజ్ గోపినాయక్, రాహుల్, శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులతో నిర్వాహకులు

ఘనంగా రాఖీ పండుగ

రాఖీలు కట్టించుకున్న ప్రముఖులు

షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) : ఆడపిల్లకు అన్నగా సమాజంలో ఒక అన్నగా అండగా నిలుస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకొని నందిగామ మండలం చేగూరు మాజీ సర్పంచి సంతోష విట్టల్ చేత రాఖీ కట్టించుకున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్‌లు రాఖీ కట్టించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... తనపై అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక అని, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల శ్రేయస్సు, భద్రత కోసం తనవంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు.

బంగారు చెల్లెమ్మ.. నూరేళ్లు వర్ధిల్లవమ్మా

షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) : ఆడపడుచులు అంతా మూకుమ్మడిగా తరలివచ్చారు... అసెంబ్లీకి పెద్దన్నగా నియోజకవర్గాన్ని ఏలుతున్న తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న కు రక్షాబంధనాన్ని కట్టారు. తమకు నిరంతరంగా రక్షణగా ఉండాలని ముక్తకంఠంతో కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆడపడుచులకు నిరంతరం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాఖీ పండగ వేళ ఈ సందడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కనిపించింది. పలువురు గ్రామ కార్యదర్శులు, ఇతర మహిళలు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించారు. నియోజకవర్గంలోని ఆడపడుచులందరూ తనకు సోదరీమణులేనని చెప్పిన ఎమ్మెల్యే వారికి తన ఆశీస్సులను అంఇంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఈ రోజు పదవీలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అది ఆడపడుచుల చలవతోనేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అందుకే ఆడపడుచులపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. ఉచిత బస్సు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పేరిట ఉచిత విద్యుత్ ఇవన్నీ అందులో భాగమేనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఏ ఆడపడుచుకు ఇబ్బందులు వచ్చిన ఆదుకోవడానికి తాను సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. రక్తసంబంధాలనే కాకుండా మహిళలతో ఉండే సోదరబంధాన్ని కలిపే శక్తి రక్షాబంధనానికి ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పండుగ వేళ మహిళలు తరలివచ్చి తనకు రాఖీ కట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ ఉత్సాహంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశగా మరింత వేగంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి రాఖీ కడుతున్న ఆడపడుచు

మేడ్చల్‌లో తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్కలు

మేడ్చల్‌లో..

మేడ్చల్, ఆగస్టు 18, ప్రభాతవార్త : అన్నా చెల్లెండ్ల అనుబంధానికి పతీకగా జరుపుకునే రక్షా బందన్ పండుగను మేడ్చల్‌లో ఘనంగా జరుపుకున్నారు. పండుగకు కూతుళ్లు తల్లిగారింటికి రావడంతో కొడుకు కూతుళ్లతో ఇండ్లు సందడిగా మారాయి. అన్న తమ్ముళ్లకు అక్కా చెల్లెం డ్లు రాఖి కట్టి ఒకరికొకరం అండా అంటూ పండుగను వేడుకగా చేసుకున్నారు. పిల్లలు పెద్దలు అని తేడా లేకుండా అక్కా చెల్లెండ్లు అన్నా తమ్ముండ్లకు రాఖీలు కట్టగా అన్నా తమ్ముండ్లు అక్కా చెల్లెండ్ల కాళ్లు మొక్కి ఎల్లవేళలా అండగా ఉంటామనే సోదరభావాన్ని చాటుకున్నారు.

యాచారంలో..

యాచారం ఆగస్టు19,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని గ్రామాలలో రాఖీ పండుగ పురస్కరించుకొని అన్నా చెల్లెళ్లు అక్క తమ్ముళ్లు ఆత్మీయంగా నేనున్నాను అక్క చెల్లి అంటూ రాఖీ కట్టించుకుంటూ ఆత్మీయుతలను పంచుకున్నారు. భారతదేశం అందరూ సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా భావిస్తారు.భారతీయ సంప్రదాయంలో చెట్టును పుట్టను పశు పక్షులను ప్రకృతిని అన్నిట్లను దైవంగా భావించి ప్రేమ ఆప్యాయతతో భక్తితో కలుస్తారు. అలాగే రాఖీ పౌర్ణమి రోజు ఒక్క అన్న ఒక చెల్లెకు ఒక తమ్ముడు ఒక అక్కకు రాఖీలు కట్టుకుంటూ ఆపద సాపద వచ్చినప్పుడు నేనున్నానంటూ భరోసా కల్పించే పండగ భావిస్తుంటారు.ప్రతి ఇంట పండగ వాతావరణం నెలకొనే రాఖీ పౌర్ణమి ఎంతో సంతోషంగా గడుపుతారు.

ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కాలువ సుజాత



మాజీ ఎంపిపి కొప్పు సుకన్య భాష రాఖీ కట్టించుకుంటున్న దృశ్యం

మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితర నేతలు

రెవెన్యూ కార్యాలయ భవనాలు మంజూరు చేయండి

షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాడిన జిల్లెడ్ చౌదరిగూడ, నందిగామ మండలాలకు రెవెన్యూ కార్యాలయాలకు భవనాలు మంజూరు చేయించాలని సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కొత్త మండలాల ఏర్పాటులో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాడిన జిల్లెడ్ చౌదరిగూడ, నందిగామ మండలాల్లో రెవెన్యూ కార్యాలయాలకు సరియైన భవనాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా పాలనకు అనుగుణంగా రెవెన్యూ కార్యాలయాలకు భవనాలు మంజూరు చేయించాలని సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కోరడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సమస్యపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటి ఛైర్మన్ శివసేనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్‌గోముల్‌లో ఇద్దరు పోలీసులపై వేటు

పూడూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త : పూడూరు మండల బిజెపి అధ్యక్షుడు రాఘవేందర్‌పై జరిగిన దాడి విషయంలో ఇద్దరు పోలీసులపై వేటు పడినట్లు తెలిసింది.శుక్రవారం తెల్లవారుజామున బిజెపి అధ్యక్షుడిపై జరిగిన దాడి సమయంలో చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పెంటయ్యతోపాటు హోంగార్డు అంజనేయులు అక్కడే ఓ ప్రైవేటు వాహనంలో ఉన్నట్లు బాదితుడు ఆరోపించారు.దీంతో జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి ఆదేశాలమేరకు విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు సదరు పోలీసులను జిల్లా ఎస్‌పి కార్యాలయానికి అటాచ్ చేశారు.కాగా మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన అసైన్‌మెంట్ భూములను కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నట్లు ఇటీవల బిజెపి మండల అధ్యక్షుడు రాఘవేందర్ తహశీల్దారు, జిల్లా కలెక్టర్ కార్యలయాల్లో పిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రిమాండ్

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: ఒడిశా రాష్ట్రానికి చెందిన మైఖేల్ (44) ఘట్కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ కాలనీలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు.అదే కాలనీకి చెందిన బాలిక (9) పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని తల్లి దండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మైఖేల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించండం జరిగిందని సీఐ సైదులు తెలిపారు.

డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో రాఖీ పండుగ సంబరాలు

మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాధస్వామికి రాఖీలు కట్టి హారతి ఇస్తున్న మహిళా ఉద్యోగుల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో రాఖీ పండుగ సంబరాలు జరిగాయి. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయం, ఆహ్ కార్యాలయ మహిళా అధికారులు, సిబ్బంది డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాధస్వామికి మహిళా అధికారులు రాఖీలు కట్టి హారతి ఇచ్చి రాఖీపండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాధస్వామి మాట్లాడుతూ తనపై అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వకంగ దన్యవాదాలు తెలిపారు. రాఖీ పండుగ అన్నా చెల్లెల్ల బంధానికి ప్రతీక అని, ఈ పండుగను ప్రేమ అభిమానాలతో జరుపుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని ఉద్యోగులు,ప్రజలందరికి ఆయన రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఆరోగ్యం, భద్రత, శ్రేయస్సు కోసం తనవంతు కృషి నిరంతరం ఉంటుందని డాక్టర్ రఘునాధస్వామి పేర్కొన్నారు.

జిల్లాలో రాఖీ పండుగ సంబరాలను సోమవారం జిల్లా ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. జిల్లాలోని మండలాల్లో, మున్సిపాల్టీలలో, గ్రామాల్లో, పట్టణ వార్డులలో రాఖీ పండుగను ప్రజలు జరుపుకున్నారు. అన్నా చెల్లెలు, తమ్ముడు అక్క సోదర,సోదరీ బంధాలతో రాఖీ పండుగను సాంప్రదాయబద్ధంగ ప్రజలు జరుపుకున్నారు. ప్రేమ, ఆప్యాయలతో, సోదర,సోదరీ బంధాలకు రాఖీ పండుగ ప్రతీకగా ఉంటుందని అన్నారు. జిల్లా ప్రజలు అందరు కూడ రాఖీ పండుగను ఘనంగ జరుపుకుని రాఖీలు కట్టుకుని సోదర,సోదరీ ప్రేమ ఆప్యాయతలను అందిపుచ్చుకున్నారు.

మేడ్చల్‌లో అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఉత్తమ ఫొటో గ్రాఫర్‌గా కిషోర్‌బాబు.. సన్మానించిన హనుమంతరావు

ఉత్తమ ఫోటోగ్రాఫర్ కిషోర్‌బాబును సన్మానించిన రాష్ట్ర సమాచార,ఫొరసంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉత్తమ ఫోటో గ్రాఫర్‌గా (డిపిఆర్‌ఓ ఆఫీస్) ఫోటో గ్రాఫర్ కిషోర్‌బాబు ఎంపిక కావటంతో రాష్ట్ర సమాచార, ఫొరసంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు శాలువాతో సన్మానించి ప్రశంసపత్రాన్ని, మెమోంటోను అందజేశారు. సోమవారం అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి డిపిఆర్‌ఓ జిల్లా ఫోటోగ్రాఫర్ కిషోర్‌బాబు ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా ఎంపికయ్యారు. సమాచార, ఫొరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో నగరంలోని గ్రీన్‌ఫార్క్ హోటల్లో జిల్లాల ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమం జరిగింది. సమాచార,ఫొరసంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు మేడ్చల్ జిల్లా ఉత్తమ ఫోటో గ్రాఫర్‌గా ఎంపికైన కిషోర్‌బాబును సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా నుంచి ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా కిషోర్‌బాబు ఎంపికై సన్మానం పొందటంతో పలువురు సంబంధిత అధికారులు,సిబ్బంది, జిల్లా జర్నలిస్టులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా బోనాల ఉత్సవాలు



ఘట్‌కేసర్‌లో జరిగిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతికి బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవతలు మహంకాళీ, పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ మ్మ, పెద్దమ్మ అమ్మవార్ల దేవాలయాలకు రంగులు వేసి మామిడి, వేప తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎదులాబాద్‌రోడ్డులోని మహంకాళీ అమ్మవారి దేవాలయానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా వారిని సన్మానిం చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ మహంకాళీ, గట్టుమైసమ్మ, పోచమ్మ, ఎల్లమ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. అంబేద్కర్‌నగర్, బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, రాంనగర్, శివారెడ్డి గూడ, ఎస్ఆర్ నగర్, గాంధీనగర్, కుమ్మరిబస్తీ, బుగ్గానగర్, సాయినగర్ కాలనీల్లో మహాళలు పసుపు, కుంకుమ, వేపాకులతో బోనాలను చేసి ఊరేగింపుగా డప్పుశబ్దాలతో తీసుకువెళ్లి అమ్మవార్ల నైవేద్యం సమర్పించారు. ఆలయ కమిటీలు, నిర్వహకులు బోనాల ఉత్సవాలలో భాగంగా పలు చోట్ల సాయం త్రం బ్యాండ్‌మేళాలు, కళాకారులు, యువకుల నృత్యాలు మధ్య తొట్టెల, ఫల హారం బండ్ల ఊరేగింపు నిర్వహించారు. బోనాల సందర్భంగా ప్రజాప్రతి నిధులు, నాయకులు పట్టణంలో పెద్ద సంఖ్యలో భక్తులకు స్వాగతం పలుకు తూ ఫ్లెక్సీలు నెలకొల్పారు. ఘట్‌కేసర్ సీఐ సైదులు బోనాలకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బండారి దాసుగౌడ్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, మాజీ వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసీ మేకల నర్సింగ్‌రావు, మాజీ సర్పంచులు ఒరుగంటి వెంకటేగౌడ్, డొంకెని బిక్షపతిగౌడ్, వంగూరి శివశంకర్, వేముల సంజీవగౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, నాయకులు బర్ల అంజనేయులు, నాగులపల్లి రమేశ్, పన్నాల కొండల్‌రెడ్డి, కోరుబోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణిలో అధికారులకు అదనపు కలెక్టర్ సూచన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగ 29మంది ధరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని, సంబంధిత అధికారులు స్పందించి పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చే యాలని సూచించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అయితే సోమవారం రాఖీ పండుగ కావటంతో ప్రజావాణిలో తక్కువ సంఖ్యలో ధరఖాస్తులు,వినతులు, ఫిర్యాదులు అందాయి. రాఖీ పండుగ వాతావరణం ఉండటంతో ఇటు జిల్లా అధికారుల, అటు ప్రజల సంఖ్య కూడ తక్కువగానే కనిపించింది.

దరఖాస్తులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, పాల్గొన్న జిల్లా అధికారులు

తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్థులు

తాండూరు-వికారాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా
పెద్దేముల్,ఆగస్టు 19, ప్రభాతవార్త: గత నాలుగు రోజులుగా మిషన్ భగిరథ నీరు సరఫరా కాకపోవడం, గ్రామంలో ఉన్న బోరు మోటారు రిపేరు చేయకపోవడంతో గ్రామస్థులు తాగునీటి కోసం రోడ్డెక్కారు. సుమారు గంట పాటు రాస్తారోకో నిర్వహించి ధర్నా చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగామిషన్ భగిరథ నీరు రాకపోవడంతో పాటు బోరు మెటార్లు రిపేరి చేయకపోవడంతో గ్రామస్థులు తాండూరు -వికారాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మొండి శ్రీనివాస్, పల్లె అంబరయ్య, గిడ్డ శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగు రోజులుగా తాగునీటి కోసం అల్లాడుతున్న తమను పట్టించుకునేనాథుడేలేరని ఆందోళన వ్యక్తంచేశారు. సర్పంచ్‌ల పదవి కాలం ముగిడయంతో గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారులను నియమించిన ఎటువంటి ప్రయోజనంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అక్కడక్కడ ఉన్న బోరు మోటార్లు కాలిపోయిన వాటిని రిపేరి చేయించే దిక్కులేరని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ప్రత్యామ్నాయ చర్యలు కూడా చేపట్టలేని సంబం దిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ గిరి పోలీస్ సిబ్బందితో ధర్నా స్థలికి చేరుకొని గ్రామస్థులను సముదాయించారు. ఇట్టి విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కు సమాచారం ఇచ్చారు. బోరు మోటారు రిపేరి చేయించి తాగు నీటి సమస్యను పరిష్కరించినట్లు కార్యదర్శి సంజీవ్ తెలిపారు.

మంబాపూర్ ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న గ్రామస్థులు

దౌల్తాబాద్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు

దౌల్తాబాద్,ఆగస్టు 19,ప్రభాతవార్త: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సోమవారంరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందూవాహిని ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు.రాఖీ పౌర్ణమి సంధర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు.ఈ సంధర్భంగా హెచ్ఎం శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ...పాఠశాలలోని విధ్యార్థిని విధ్యార్థులు ఒకరికొకరు సోదరభావంతో మెలగాలని,ఒకరికొకరు నాకు నువ్వు రక్ష,నీకు నేను రక్ష,మనం ఇద్దరం ఈ దేశానికి రక్ష అంటూ రాఖీలు కట్టుకోవాలని విధ్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,హిందువాహిని సంఘం నాయకులు కె.నరేష్,ఊరడి కృష్ణ,విధ్యార్థులు తదితరులు పల్గొన్నారు.

ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు

తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించబోం

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా

ముషీరాబాద్, ఆగస్ట్ 19, ప్రభాతవార్త: స్వరాష్ట్రం, స్వయం పాలన ఆధారంగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర పౌరుషాన్ని ఢిల్లీ నడివీధుల్లో తాకట్టు పెడుతూ తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ ఉంటే ఇక సహించబోమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా హెచ్చరించారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ లేనట్లు అభిషేక్ సింగ్వీని నామినేట్ చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి ఢిల్లీకి ప్రదక్షిణలు చేయటమే సరిపోతోందని, అధిష్టానం అనుమతి లేనిదే ఏఫైలు ముందుగు సాగటం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను అవమాన పరచటమే కాంగ్రెస్ సంస్కృతిగా మారిపోయిందని, ఇటువంటి వైఖరిని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

రాఖీ వేడుకల్లో గోల్నాక కార్పొరేటర్

నల్లకుంటలోని తన నివాసంలో రాఖీ వేడుకల్లో పాల్గొన్న గోల్నాక కార్పొరేటర్ దంపతులు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త

అంబర్‌పేటలో రాఖీ పండుగ వేడుకలు సోమవారం అంబరాన్నంటాయి. నల్లకుంటలో తన నివాసంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ రాఖీ వేడుకలు జరుపుకున్నారు. తన కుటుంబ సభ్యులు, బందువులు, స్నేహితులతో రాఖీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లావణ్య, దూసరి శ్రీనివాస్‌గౌడ్ దంపతులకు అక్క చెల్లెలు రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరులకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటుకుంటున్నారని చెప్పారు. కుటుంబాలకు మంచి భవిష్యత్తును అందించడంలో అక్కచెల్లెళ్ల పాత్ర కీలకమని మేము బలంగా నమ్ముతున్నామని పేర్కొన్నారు. అనురాగాలకు ప్రతీకగా, అనుబంధాలకు రక్షణగా రాఖీ పర్వదినమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దూసరి వెంకట్‌గౌడ్, దూసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన మందకృష్ణ మాదిగ



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

చిక్కడపల్లి, ఆగస్టు 19ప్రభాతవార్త:

హైదరాబాద్ నగరంలోని రామ్‌నగర్‌లో నివాసముంటున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరడానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండదండలు అందించినందుకు దత్తాత్రేయకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ ప్రజలు చేస్తున్న పోరాటానికి మొదటినుంచి దత్తాత్రేయ మద్దతుగా నిలిచారని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తీసుకెళ్ళడంలో దత్తాత్రేయ ఎంతో చొరవ తీసుకున్నారన్నారు. ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ అంశం విజయసాధించిన నేపథ్యంలో దత్తాత్రేయను కలగడం తనకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్, ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగతదితరులున్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో రాఖీ పండుగ వేడుకలు

రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో సోమవారం ఘనంగా రక్షా బంధన్ (రాఖీ పండుగ) వేడుకలు జరిగాయి. డివిజన్ పరిధిలోని ఏ బస్తీలో చూసి రాఖీ పండుగ వాతావరణం కనిపించింది. కాగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి డివిజన్‌కు చెందిన మహిళా మోర్చ బిజెపి మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీకని తెలిపారు. డివిజన్‌కు చెందిన పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీణేష్‌కు రాఖీ కడుతున్న కాంగ్రెస్ మహిళలు నాగినేని సరిత తదితరులు

కంటోన్మెంట్, ఆగస్టు 19 ప్రభాతవార్త:

అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయ బందానికి రక్షా బంధన్ ప్రతీకగా నిలుస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వందలాది మంది మహిళలు పాల్గొని ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో జెకెఏ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్

గచ్చిబౌలి, ఆగస్టు 19 ప్రభాతవార్త

జపాన్ కరాటే అసోసియేషన్(జెకెఏ) ఇండియా 50వ సంవత్సర వేడుకలను పురస్కరించుకొని 2025 జనవరి 18 నుంచి 22వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియంలో ప్రతిష్టాత్మక ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. 50ఏళ్ల అనంతరం నగరంలోఓ మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ మెగా అంతర్జాతీయ టోర్నమెంటులో ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 3వేల మంది పాల్గొంటారని తెలిపారు. ఈమేరకు సోమవారం గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో జెకెఏ చీఫ్ ఇన్స్ట్రక్టర్ టకుయా తనియామా, జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా(జెకెఏఐ) చీఫ్ ఇన్స్ట్రక్టర్ షిహాన్ ఆనంద్ రత్న, తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్స్ట్రక్టర్లు రాపోలు సుదర్శన్, దయానంద్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఈ టోర్నమెంటును జెకెఏఐ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 50 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని మొత్తం మూడు టోర్నమెంట్ల వివరాలను ప్రకటించారు. 42వ జెకెఎ ఇండియా నేషనల్ కరాటే టోర్నమెంటు, 17వ ఆల్ ఇండియా జెకెఏఐ క్యూలెవెల్ కరాటే టోర్నమెంటు, 12వ ససాకి, షోయిచి, మోమోరియల్ సీనియర్స్ నేషనల్ కరాటే టోర్నమెంటు 2025 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ చరిత్రలో మొదటిసారిగా నగరంలో ఈ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంటు ద్వారా జెకెఏ కరాటే క్రీడాకారులకు నేర్చుకునేందుకు ఎంతో అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

సమావేశంలో పాల్గొన్న జెకెఏఐ ప్రతినిధులు

కటా, కుమిటే భాగస్వామ్యానికి త్వరలో ఎంపికలు జరుగుతాయని తెలిపారు. స్వీయ రక్షణ కోసం భారతేదశంలో జెకెఏ కరాటే ఎంతో ప్రాముఖ్యతను సొంతం చేసుకుందని, తల్లిదండ్రులు తమ పిల్లల స్వీయరక్షణ కోసం కరాటేను నేర్పిస్తున్నారని అన్నారు. 70వ దశకంలో ముంబైలోని దాదర్‌లో మొదటి జెకెఏ బ్రాంచ్ ఏర్పాటు జరిగిందని, నేడు దేశంలోని 21 రాష్ట్రాలలో శాఖలు విస్తరించి ఉన్నాయన్నారు. మహిళలు సైతం జెకెఏ కరాటే మీద ఆసక్తి చూపుతున్నారని, 2017లో 30శాతం భాగస్వామ్యం ఉండగా, 2019కి 40శాతానికి మహిళల భాగస్వామ్యం పెరిగిందని, ఈ దఫా 50శాతానికి చేరుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ లెవెల్, సీనియర్ లెవెల్ విభాగాల్లో పోటీలు ఉంటాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెకెఏఐ ప్రతినిధులు, కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

గండిపేట్ మండలంలో ఘనంగా "రాఖీ" వేడుకలు

నార్సింగి, ఆగస్టు 19 ప్రభాతవార్త :

గండిపేట్ మండలంలోని అన్ని ప్రాంతాలలో సోమవారం "రాఖీ" వేడుకలు ఘనంగా జరిగాయి. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడ, గంధంగూడ, హైదర్షాకోట్, పీరంచెరువు, బండ్లగూడ, కిస్మత్‌పూర్, హిమాయత్ సాగర్ గ్రామాలలో అలాగే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి, కోకాపేట్, మంచిరేవుల, గండిపేట్, ఖానాపూర్, వట్టినాగులపల్లి గ్రామాలు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ, పుప్పాలగూడ, నెక్‌నాంపూర్ గ్రామాలలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులంతా రాఖీ వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. అక్కా, తమ్ముళ్లు తమ సోదరుల ఇళ్లకు వచ్చి నీవు నాకు రక్షా... నేను నీకు రక్షా...మనమిద్దరం ఈ దేశానికి రక్షా అంటూ రాఖీలు కట్టారు. సోదరులు తమ తోబుట్టువులకు చీరలు పెట్టి దీవించారు. ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు తలారి చంద్రశేఖర్, తలారి పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పుష్పమ్మ, పద్మావతి పాపయ్య యాదవ్, శ్రీలత సురేష్‌గౌడ్, మాలతి నాగరాజు, స్రవంతి నరేందర్, రాము, నిఖిలా సంగారెడ్డి తదితరులు తమ సోదరులకు రాఖీలు కట్టారు. రాఖీలు కట్టించుకున్నారు. అలాగే నార్సింగి మున్సిపల్ చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ గోపాల విజయ్ బాబు, కౌన్సిలర్లు శివారెడ్డి, ఉషారాణి, అరుణజ్యోతి, వెంకటేష్ యాదవ్, యాదమ్మ, రేఖ యాదగిరి, సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్, అమరేందర్‌రెడ్డి, ఆదిత్యరెడ్డిలు, మాజీ ఎంపిపి తలారి మల్లేష్, మణికొండ మున్సిపాలిటీలో ఛైర్మన్ నరేందర్ ముదిరాజ్, వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డిలు రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు.

పలు వసతి గృహాలలో విద్యార్థులు రాఖీల పండగను ఘనంగా జరుపుకున్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి : గంజి రఘునాథ్

ప్రమాణ స్వీకార్సోవంలో పాల్గొన్న పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు

మెహిదీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త :

కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గంజి రఘునాథ్ ప్రమాణస్వీకార్సోవ కార్యక్రమాన్ని సోమవారం కార్వాన్ మార్కెండ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంజి రఘునాథ్ ప్రమాణస్వీ కారం చేసిన అనంతరం మాట్లాడారు..పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని, అపుడే తమకు రావాల్సిన వాటా ప్రకారం నిధులతో పాటు రాజకీయ అవకాశా లను పొందగలుతామన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో అత్యధికంగా ప్రద్మశా లీలు ఉన్నామని గుర్తు చేశారు. రాజకీయ అవకాశాలు అందిపుచ్చుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్వాన్‌లోని పద్మశాలి కులస్తులందరిని కలుపు కొనిపోవడంతో పాటు వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నిరం తర కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెల్తామన్నారు. కార్యక్రమంలో కార్వాన్ మార్కెడయ భవన్ ట్రస్ట్ అధ్యక్షులు కడిగె పాండయ్య, పద్మశాలి యువజన సం ఘం ప్రధాన కార్యదర్శి జితేందర్, ఉపాధ్యక్షులు క్రాంతి శ్రీకాంత్, వరుణ్, దయా నంద్‌లు ఉన్నారు.

మార్కెండ భవన్‌లో ఘనంగా రాఖీ వేడుకలు.

కార్వాన్ మార్కెండెయ భవన్‌లో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం యజ్ఞోపదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మార్కెండయ భవన్ ట్రస్ట్ అధ్యక్షులు కడిగె పాండయ్య, ఉపాధ్యక్షులు చెన్న చంద్రయ్య, చెన్న జయదేవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణ మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల, కౌకుంట్ల కల్పన, చెన్న నరేందర్, రాజు, శ్రీశైలం, లక్ష్మినారాయణలు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ రహదారిపై న్యాయవాదుల ఆందోళన

-రహదారిపై నిలిచిన వాహనాలు

రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త: కూకట్‌పల్లిలో న్యాయవాదిపై పోలీసు లు చేసిన దాడిని ఖండిస్తూ ఎల్బీనగర్ రంగారెడ్డి జిల్లా కోర్టు ముందు న్యాయ వాదులు పెద్ద ఎత్తున ఆందొళనకు దిగారు. న్యాయవాదులపై పోలీసులు వరుస దాడులు జరగడం పట్ల ప్లకార్డులు పట్టుకొని న్యాయస్థానం ముందు విజయవాడ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బార్ అసోసియేషన్ ఫెడరేషన్ అధ్యక్షుడు వై. కొండల్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయ వాదులపై పోలీసులు జరుపుతున్న వరుస దాడులు హేయమైన చర్య అన్నారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ సబ్యుడు న్యాయవాది సంతోష్‌పై దాడి చేసిన బోరబండ పోలీసులపై కఠిన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కోర్టు విధులు బహిష్కరించాలని కొండల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నిసార్లు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేసిన శాంతియుతంగా ఉన్న న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం సరైంది కాదని, న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై దాడి చేసి వారిని హింసించడం చట్టాన్ని ఉల్లం ఘించడమేనన్నారు. న్యాయవాదుల నిరసనతో హైవేపై భారీగా వాహనాలు నిలిచి పోయాయి. కార్యక్రమంలో సత్య నారాయణరెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

సాంప్రదాయబద్ధంగా రక్షా బంధన్ వేడుకలు

-సోదరునికి రాఖీ కట్టిన సబితా ఇంద్రారెడ్డి

సోదరునికి రాఖీ కడుతున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త: అక్కా-తమ్ముళ్లు, అన్నా-చెల్లెళ్ళ మధ్య అనురాగాలు, ఆప్యాయతలకు ప్రతిబింబంగా నిలిచి రక్షా బంధన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పవిత్ర శ్రావణ మాసంలో వచ్చిన ఈ పర్వదినాన్ని కుటుంబాల్లో సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. నిత్యం రాజకీయాల్లో, ప్రజా సేవలో బిజీగా గడిపే మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి బంజారాహిల్స్‌లో నివాసం ఉంటున్న తన ఏకైక సోదరుడు నర్సింహారెడ్డి (బాబు) వద్దకు వచ్చి రాఖీ కట్టారు. అనంతరం బాబు తన అక్క ఆశీర్వాదం తీసుకున్నారు. పండుగ సందర్భంగా కొద్ది సేపు సబితా ఇంద్రారెడ్డి తన తమ్ముని ఇంట్లో ఉల్లాసంగా గడిపారు.

చికిత్స పొందుతూ పాప మృతి..

పేట్ బషీరాబాద్, ఆగస్ట్ 19, ప్రభాతవార్త

వేడి నీళ్లు మీదపడి ఓ పాప ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి మున్సిపల్‌లో నివాసం ఉంటున్న సురేష్ కూతురు అక్షర మూడు సంవత్సరాలు. ఈ నెల 9న ఉదయం తల్లి స్నానం చేయించేందుకు బాత్రూంలోకి తీసుకువెళ్లింది. బాత్రూంలో సబ్బు లేకపోవడంతో తల్లి ఇంట్లోకి రాగానే అక్షర వేడి వాటర్ పోసుకోవడంతో తీవ్ర గాయాలైంది. గాయాలైన పాపను చికిత్స నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చనిపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడిని సురక్షితంగా కాపాడిన ప్రశాంత్..

సంజీవ్‌రెడ్డి నగర్, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఫైర్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 9:30 గంటల సమయంలో సనత్‌నగర్‌లో మహమ్మద్ సమీ ఇక్బాల్ నివాసం ఉంటున్నాడు. అతని కొడుకు మోహినుద్దీన్ (2) కొద్దిగా అనారోగ్యానికి గురై తరుచూ ఏడుస్తుండడంతో ఫోన్ ఇవ్వగా బెడ్ రూమ్‌లోకి వెళ్లి బాలుడు లాక్ చేసుకుని ఫోన్‌లో బొమ్మలు చూస్తున్నాడు. కొంత సమయం గడిచిన తరువాత ఎంతసేపటికి డోర్ రాకపోవడంతో బాలుడు బెడ్‌రూమ్ లోపల ఏడవడం మొదలుపెట్టాడు. తల్లిదండ్రులు ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమయ్యారు. చుట్టుప్రక్కల వాళ్లు వచ్చి చూడగా డోర్ తెరవడానికి అవకాశం లేకుండా పోయింది. ఈ మేరకు సనత్‌నగర్ ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయగా వారు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి గుణపం సహాయంతో తలుపుకు ఉన్న లాక్‌ని పగలగొట్టి లోపల ఉన్న బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకకు ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రశాతర్ ఎంతో చాకచక్యంగా బాలుడిని తలుపుకు ఉన్న లాక్‌ని పగులగొట్టి తల్లిదండ్రులకు సురక్షితంగా మెహినుద్దీన్‌ను కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ మేరకు పలువురు ప్రశాంత్‌ను ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఆటోడ్రైవర్ మృతి

హయత్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త: ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు... కొంగరకలాన్‌కు చెందిన గోపగల జనార్ధన్ సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో కోహెడ పెద్దఅంబర్‌పేట సమీపంలోని ఫంక్షన్‌హాలులో మాంసం సరఫరా చేయడానికి ఆటోలో వస్తున్నాడు. కోహెడ-పెద్దఅంబర్‌పేట మధ్యలోని నారాయణ కళాశాల వద్దకు రాగానే హయత్‌నగర్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టిఎస్07 యుఇ 5469) ఆటోను ఢీకొట్టింది. ప్రమాదంలో ఆటో నుంచి ఎగిరిపడిన జనార్ధన్ మీదుగా బస్సు వెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. జనార్ధన్‌కు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నట్లు సమాచారం. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్రమశిక్షణకు మారుపేరు వెంకటస్వామి : ఎమ్మెల్యే వివేక్

నాంపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త : వెంకటస్వామి ఎంతో క్రమశిక్షణ, సమాజం పట్ల ఎంతో విజన్ ఉన్న మహోన్నత వ్యక్తిత్వం ఆయనదన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తాను రాజకీయ నాయకుడుగా, వ్యాపారవేత్తగా రాణించడానికి అవి ఎంతగానో దోహదపడ్డాయని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే బ్యాక్ టు సొసైటీగా సంపాదించిన దానిలో కొంతమేర విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ట్రస్ట్ కార్యాలయంలో జస్టిస్ చంద్రయ్య, ఏపి చిత్తూరు ఎంపి ప్రసాదరావు, ఐపీఎస్ అధికారిణి చేతనలతో కలిసి వివేక్ పాల్గొని మాట్లాడుతూ పీపుల్ ఎడ్యుకేషన్ ట్రస్టు ద్వారా నిరుపేద విద్యార్థులకు ట్రస్టు ఛైర్మన్ బాలకృష్ణ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడంవల్ల ఎంతోమంది నిరుపేద విద్యార్థులు వృద్ధిలోకి వస్తారన్నారు. దళితులు ఏరంగంలో ఉన్నా వారి అభ్యున్నతికి తాను ఎప్పుడూ ముందుంటానని, గతంలో రైతుబంధు కౌలు రైతులకు వర్తింపజేయాలని మాజీ సీఎం కెసిఆర్‌తో కొట్లాడానని, దళితులకు భూమి ఉండదు కాబట్టి వారికివ్వాలని పట్టుబట్టినట్లు, ఈ విషయంలోనే కెసిఆర్‌తో అంతరం వచ్చిందన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి : తలసాని సాయికిరణ్ యాదవ్

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న యువ నేత తలసాని సాయికిరణ్ యాదవ్

అడ్డగుట్ట, ఆగస్టు19 ప్రభాతవార్త: క్రీడాకారులను ప్రోత్సహిస్తే అంతర్జాతీయ స్థాయిలో ఎదుగుతారని, అటు వంటి వారికి తగిన ప్రోత్సాహాన్ని, చేయూతనివ్వాలని సికింద్రాబాద్ పార్లమెంట్ యువ నేత తలసాని సాయికిరణ్ యాదవ్ తెలిపారు. పవర్ లిఫ్టింగ్‌లో వైష్ణవి మహేష్ అనే యువతి వచ్చే అక్టోబర్ 4 నుంచి 13 వరకు దక్షిణాఫ్రికాలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వైష్ణవి ఎంపింకైంది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వైష్ణవికి తలసాని ట్రస్ట్ ద్వారా తల సాని సాయికిరణ్ యాదవ్ రూ.2లక్షల ఆర్థిక సహాయాన్ని సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తమ నివా సంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థా యి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అనేక మంది క్రీడాకా రులు ఉన్నప్పటికి వారికి సరైన ప్రోత్సాహం లభించకపోవడంతో ఎదగలేక పోతున్నారన్నారు.

సాయికిరణ్ యాదవ్‌ను అభినందించిన వైష్ణవి . ..

అంతర్జాతీయ స్థాయిలో జరిగే పవర్‌లిఫ్టింగ్ పోటీలకు వెళ్లేందుకు తనకు అందజేసిన ఆర్థిక సహాయాన్ని తమ జీవితంలో ఎన్నడు మరువలేనని వైష్ణవి మహేష్ తెలిపారు.

ఘనంగా సామూహిక జంధ్యా దారణ వేడుకలు

అత్తాపూర్ ఆగస్టు19 ,ప్రభాతవార్త : శ్రావణమాసాన్ని పురస్కరించుకుని జంధాల (రాఖీ)పౌర్ణమి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భావన ఋషి మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో సోమవారం సామూహిక జంధ్యా దారణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహికంగా జంధ్యాలను అలంకరించారు. గాయత్రి హోమం నిర్వహించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ సత్య నారాయణ, దొంత రాజు, కొంపల్లి జగదీష్, సామల యాదయ్య, కొంకతి ఆంజనేయులు, రాజ్ కుమార్ ఏర్వ కుమారస్వామి, దశపతి రాజు లక్ష్మణ్, రాజు, వెంకటేష్, చిరంజీవి, పద్మశాలి కుల బాంధవులు ,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

అత్తాపూర్ ఆగస్టు19, ప్రభాతవార్త : అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనురాగ బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ప్రజాపిత బ్రహ్మకుమారి సోదరిమణులు ఎమ్మెల్యేకి రక్ష బందన్ సందర్భంగా రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సోదరిమణుల ప్రేమ దేవుడి ఆశీర్వాదం కంటే తక్కువేమి కాదని దు:ఖానికి తావులేని బంధం దూరం విడదీయలేని అనుబంధమని మీకు నేను రక్ష నాకు మీరు రక్ష మ

వరద బాధితులకు ఆర్థిక సాయం

ధారూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త కేరళ వయనాడ్ జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు కొండ చరియలు విరిగి వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అనే కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. వీరిని మానవ తా దృక్పథంతో ఆదుకోవాలని ధారూర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియే షన్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. సేకరించిన డబ్బును కేరళ సిఎం సహాయ నిధికి రూ.66000 పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో ఎప్పు డూ లేనంతగా ప్రకృతి వైరైటీ తాండవం చేసిందని భారీ కొండచరి యలు పెద్దపెద్ద బండరాళ్లు దొర్లకుంటూ వచ్చి కుటుంబాలను నిద్రలోనే మృత్యువాతకు గురిచేసిందన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ధారూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెం దిన సంఘటన ఆదివారం ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మం డల పరిధిలోని తిమ్మనగర్ గ్రామానికి చెందిన గు ర్రం రవీందర్ (25)కు నాలుగు ఎకరాల పొలం ఉంది. అందులో ఒక ఎకరం హైద రాబాద్‌కు చెందిన రాకేష్ రెడ్డిఅనే వ్యక్తికి అమ్ముకున్నాడు. రాకేష్ రెడ్డి పొలంలో ఫామ్‌హౌస్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ఫామ్‌హౌస్ చూ సుకోవడానికి రవీందర్‌ను పనిలో పెట్టుకున్నాడు. ఫామ్‌హౌస్ చూసు కోవడానికి రవీందర్‌ను పనిలో పెట్టుకున్నాడు. ఫామ్ హౌస్ వెంట రవీందర్ ఒక బర్రెల షెడ్ ఏర్పాటు చేసుకున్నాడు. రోజు మాదిరిగానే శనివారం రాత్రి 11గంటలకు ఫామ్‌హౌస్‌కి రవీందర్‌వెళ్లాడు. ఉదయం ఇంటికి రాకపో వడంతో భార్య రయ్య తన అన్న నర్సింహులుకు వెళ్ళి చూడమని చెప్పింది. వెంటనే అతను వెళ్లి ఫామ్ హౌస్‌వద్దకు వెళ్లి చూడగా విద్యు త్ స్తంభం వద్ద రవీందర్ కిందపడి ఉండడం గమనించాడు. రవీందర్ విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు గమనించాడు. వారి కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి సమాచారం అందించాడు. కుటుం బ సభ్యులు గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమి త్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృ తుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణు గోపాల్ గౌడ్ తెలిపారు.

రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దు

మండల వ్యవసాయ అధికారి శిరీష

కేశంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త కేశంపేట మండల రైతు రుణమాఫీ 2024కు సంబంధించి మూడు విడతల్లో రైతులకు చెందిన రుణమాఫీ ఖాతాలో నిధులు జమ కాబడినవి. కొన్ని సాంకేతిక కారణాలవల్ల బ్యాంక్ ఖాతాలు సరిగా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు ఆధార్ నెంబర్లలో తప్పులున్నవి పాస్‌బుక్ నెంబర్ లేవని బ్యాంకు ఖాతాల్లో ఉన్న పేర్లతో ఆధార్లో ఉన్న పేర్లతో సరిపోని ఖాతాలు వంటి కారణాలవల్ల మరి కొంతమంది రైతులకు చెందిన రుణ ఖాతాల్లో నిధు లు జమకాబడలేదు. ఈ రైతులకు చెంది విజ్ఞప్తులను ఫిర్యాదులను స్వీకరించడానికి మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవ సాయ అధికారి అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్లు రేపటి నుంచి ఏర్పాటు చేసి రైతుల విజ్ఞప్తులను మరియ ఫిర్యాదులను తీసుకోవడం జరుగు తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆమె అన్నారు.

విమానాశ్రయంలో కుండపోత వర్షం

పది నిమిషాల్లో 17 మి.మీ. వర్షపాతం నమోదు

శంషాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త హైదరాబాద్ విమానాశ్రయంలో సోమవారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది.మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు ప్రారభమై దాదాపు 50 నిమిషాల పాటు కురిసింది. 50 నిమిషాల వ్యవధిలో శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో దాదాపు 35.2 మి.మీ వర్షపాతం నమోదయింది. అందులో 17మి.మీ వర్షపాతం నమోదయింది. అందులో 17మిమీ వర్షపాతం కేవలం 10 నిమిషాల్లోనే కురిసింది. టెర్మినల్‌లో ఒక ప్రదేశంలోకి నీరు ప్రవేశించగ ఎయిర్‌పోర్టు అదికారులు అప్రమత్తమై వెంటనే పై కప్పును తనిఖీ చేసి పైకప్పులో ఎటువంటి లీకేజీ లేదా నీటి స్రవ్రత లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు. టెర్మినల్‌లోకి ఈ స్పిల్లేజ్ మళ్లీ జరగకుం డా చూసుకోవడానికి సంబంధిత బృందం సాంకేతిక నిపుణులతో చర్య లు చేపట్టింది. కేవలం పది నిమిషాల వ్యవధిలో 17మి.మీ వర్షపాతం నమోదు. కావడం ఒక రికార్డుగా మారింది.

కొందుర్గులో ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ఫోటో సృష్టికర్తకు నివాళులర్పిస్తున్న ఫోటోగ్రాఫర్లు

కొందుర్గు, ఆగస్టు 19, (ప్రభాతవార్త) : ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్స వాని మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు స్థానిక బస్టాండ్ ఆవరణలో గల శివాజీ విగ్రహం వద్ద కెమెర సృష్టి కర్త అయిన లూయిస్ డాగురె చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ప్రపంచానికి అవసరమ య్యే ఫోటోలు తీసేందుకు అవసరమయ్యే కెమెరాను కనుగొన్న గొప్ప వయక్తి లూయిస్ డాగురె అని మండల ఫోటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షు డు నవీన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుండు మళ్ల శంకర్‌గౌడ్, బరోసా ఇంఛార్జీ శ్రీనివాస్, సభ్యులు రాంచందర్, రవీందర్, రమేష్ బాబ్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆమనగల్లులో కేక్ కట్ చేస్తున్న ఫోటోగ్రాఫర్లు

ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వాన్ని స్థానిక ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఘనంగా జరుపుకుంది. అధ్యక్షుడు కాడిగే సత్యం అధ్యక్షతన జరిగిన వేడుకలకు పెద్ద సంఖ్యలో ఫోటోగ్రా ఫర్లు హాజరైనారు. రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపట్టి పలు చోట్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీశైలంయాదవ్, జావేద్, వెంకటేశ్‌యాదవ్, ఎంఏ అలీమ్, జబ్బార్, యాదగిరి, నాజర్, శ్రీకాంత్, మహేశ్, రాజు, నరసింహ, శేఖర్, గఫార్, ఖలీమ్, రఫీ, ప్రవీణ్‌రెడ్డి, గణేశ్, శ్రీశైలం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

21న భారత్ బంద్ జయప్రదం చేయాలి

మద్దూరు(చేర్యాల), ఆగస్టు 19,ప్రభాతవార్త : ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పిస్తూ ఇచ్చిన తీర్పును నిరసిస్తూ దేశంలోని వివిధ దళిత సంఘాలు ఈనెల 21 ఇచ్చిన భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. చేర్యాల పట్టణంలోని మాల భవనంలో సోమవారం నిర్వహించిన మాల మహానాడు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు గుస్క రామదాస్,పుట్ట యాదయ్య, ఉద్యోగస్తులు కొలుపుల రి,బరిగల ఐలయ్య, బుట్టి సాయికుమార్ పాల్గొన్నారు.

ఐక్యూఓఓ క్వెస్ట్ రిపోర్టు విడుదల

వివోగ్రూప్ పనితీరుస్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూఓఓ కలలుకెరీర్ ఆకాం క్షలపై జెన్‌జెడ్ లక్షణాలు బ్రెండ్‌లపై సైబర్‌మీడియా రీసెర్చ్‌తో కూడిన దిక్యూఓఓ క్వెస్ట్ రిపోర్టును విడుదల చేసినట్లు ప్రకటించింది.

కేశంపేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ బంద్ వేడుకలు

కేశంపేటలో వేంకటేశ్వరస్వామికి అభిషేకాల దృశ్యం

పూడూరు మండలం కడ్మూరులో అన్నకు రాఖీ కడుతున్న చిన్నారి

రాఖీ శుభదినం సందర్భంగా అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు

అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షబంధన్

నందిగామ, ఆగస్టు 19, ప్రభాతవార్త అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగానికి ఆత్మీయత అనుబంధా నికి ప్రతీకగా నిలిచిన రాఖీ పర్వదినాన్ని సోమవారం నం దిగామ మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద వయోతారతమ్య బేధం లేకుండా పండగ వాతావ రణంలో రాఖీ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా నందిగామ తాజా మాజీ ఎంపిపి ఎం ప్రియాంక శివశంకర్‌గౌడ్ మండల ప్రజలందరికీ రాఖీ పర్వదిన శు కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఈ పర్వదినం ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆయు రారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సిరిసంపదలు కలగాలని ఆ మె భగవంతుని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ..

కేశంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని నిర్ధావెల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి శివుడికి అభిషేకాలు గీత పారాయణం విష్ణుసహస్ర పారాయణం హనుమన్ చా లీసా గాయత్రీపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు అన్నవిస్తరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షుడు పల్లటి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ కోశాధికారి రామలింగం కార్యదర్శి గజ్జారి అశోక్ పాలది ఆంజనేయులు సిరిపోలి ఆంజనేయులు పల్లటి యాదయ్య అవ్వారి ఉమాపతి అవ్వారి శ్రీను పల్లటి చిన్న కృష్ణయ్య అమృత శేఖర్ పాలది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి అభిషేకాలు

కేశంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త కేశంపేట మండల కే ంద్రంలోని ధవళగిరి గుట్టపై వెలిసిన శ్రీవెంకటేశ్వర స్వా మికి శ్రావణమాసం శ్రావణ నక్షత్రం పౌర్ణమి సంద ర్భంగా సోమవారం అలంకరణ అభిషేకాలు నిర్వహిం చారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసా దలు అందించారు. ఈ కార్యక్రమంలో తలసాని వపన్‌కు మార్ రెడ్డియుగంధర్ మురళీమోహన్ బైకని శేఖర్ యాదవ్‌పోలే మోని సతీష్ ముదిరాజ్ భక్తులు పాల్గొన్నారు.

పూడూరులో..

పూడూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త : అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధం జన్మజన్మల సంబంధం, జాబిలమ్మకిది జన్మదినం అనే భావనతో జరుపుకునే రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్)పండుగను సోమవారం పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో సోదర.సోదరీ మ ణులు ఘనంగా జరుపుకున్నారు.ప్రతి ఏడాది శ్రావణమా సం శుక్లపక్షం పౌర్ణమినాడు వచ్చే ఈ రక్షాబంధన్ (రాఖీ పండుగ)వయస్సుతో సంబంధం లేకుండా తరత రాలుగా కొనసాగుతున్న సోదరభావానికి నాందిగా నిలు స్తోంది.ఈ సందర్భంగా కేవలం రక్త సంబంధీకులకే కాకుండా కులమ తాలకు అతీతంగా ప్రతిఒక్కరు ఎల్లవే ళలా సుఖసం తోషాలతో జీవించాలని కోరుకుంటూ ఒకరి కొకరు శుభా కాంక్షలు తెలుపుకుంటూ అన్నలకు చెల్లెళ్లు. తమ్ముళ్లకు అక్కలు నుదుట తిలకందిద్ది,రాఖీలు కట్టి,స్వీట్లు పంచుకు న్నారు.రాఖీలు కట్టేందుకు ఇంటికి వచ్చిన ఆడపడుచులకు తమ సోదరులు పాదాభి వందనా లు చేస్తూ తమకు తోచిన విధంగా నగదుబహు మతితో పాటు చీరలను అం దజేశారు.ఈ సందర్భవంగా రాఖీలు,స్వీట్‌హౌస్ షాపుల్లో గిరాకి రద్దీగా ఉండడంతో.రాఖీలధరలు అమాంతం పెంచేశారు.

జిల్లెడు చౌదరిగూడలో..

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 19,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలో సోమవారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ కట్టిన మహిళలకు అన్నాదమ్ములు బహుమతులు అందజేశారు. అందరు సుఖసంతోషాలతో మెలుగుతు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

కొందుర్గులో..

కొందుర్గు, ఆగస్టు 19, (ప్రభాతవార్త) : రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య మండలంలోని అన్నచెల్లెలు, అన్నతమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని కొందుర్గు మండలాల నికి చెందిన ఆడపడచులు సోమవారం వారి వారి పుట్టిం టికి వచ్చి సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. దేవాలయాల్లోను తెల్లవారుజాము నుండే భక్తులు చేరు కొని ప్రత్యేక పూజలు చేశారు. రక్ష బంధన్ సందర్భంగా మిఠాయితో పాటు పూలు, పండ్లు దుకాణాలు కిటకిటాలా డాయి. గత రెండు రోజులుగా ముస్తాబు చేసి తాత్కాలిక రాఖీ దుకాణాల వద్ద రాఖీలు కొనేందుకు మహిళలు ఎగబడటం కన్పించింది. బస్టాండులు బస్సుల కోసం మహిళలు గుంపు గుంపులుగా వేచి చూడటం కన్పిం చింది. పండుగ సందర్భంగా ప్రతి బస్సు ప్రయణీకులతో పూల్‌గా వెళ్లడం కనిపించింది.

ఘట్‌కేసర్ రూరల్‌లో..

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: అన్నాచెల్లెళ్ల అనురాగానికి ఆప్యాయతకు ప్రతీకగానిలిచే రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) వేడుకలు సోమవారం ఘట్‌కేసర్ మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమి పురస్కరిం చుకుని యువతులు, చిన్నారులు, మహిళలు తమ తమ సోద రుల ఇండ్లకు వెళ్లి రాఖీలు కట్టి వేడుకలు జరుపు కున్నారు. రక్షా బంధన్ సందర్భంగా రాఖీల క్రయవిక్ర యాలు జోరుగా సాగాయి. మిఠాయి దుకాణాలు కొనుగో లుదారుల రాకతో రద్దీగా కనిపించాయి. ఆడపడు చులు తమ పుట్టిండ్లకు రాకపోకలు సాగించడంతో వాహనాల తో రోడ్లు, ప్రయాణీకులతో ఆర్టీసీ బస్సులు రద్దీగా కనిపించాయి.

ఆమనగల్లులో..

ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త: రాఖీ పండుగ పురష్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని మార్కేండేయ దేవాలయంలో సోమవారం 38వ నూలు పూర్ణిమ గాయత్రి యజ్ఞము భక్తిశ్రద్దల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన యజ్ఞ మహోత్స వ కార్యక్రమానికి పద్మశాలీలలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. శాస్త్రోక్తంగా సంప్రదాయ రీతిలో నూలు పూర్ణిమ గాయత్రి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడా ది లాగే ఈఏడాది కూడా పురుషులు, మహిళలు, పిల్ల లు, పెద్దలు, వృద్దులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. అం తకు ముందు మార్కేండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి హాజరైన వారికి అన్నదా నం చేశారు. కార్యక్రమంలో జాతీయ ఓబీసీ కమీషన్ మా జీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజ రుకా గా, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, అప్పం శ్రీను, అవ్వారి శివలింగం, గాజుల శ్రీనివాస్, సత్యరా ములు, పున్న శ్రీను, దోర్నాల ఈశ్వరయ్య, మామిడిశెట్టి రవి, చెరుకు రవి, పాలాది శ్రీను, గుర్రం సురేష్, ఎంగలి శ్రీధర్, అవ్వారి నిరంజన్, గుజ్జరి ప్రవీణ్, ఏలె శివలిం గం, సోమశంకర్, గంజి శ్రీను, ఎంగలి రఘు, యా దగిరి, మధుసూదన్, బోడ నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పండుగ

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: సోదరి, సోదరుల అనురాగానికి ప్రతీకగా రక్షాబంధన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఘట్‌కేసర్ మండలం, మున్సిపాలిటీలో రాఖీ వేడుకలను సోదరి, సోదరులు ఆనందోత్సహాల మధ్య నిర్వహించారు. అక్కాచెలెళ్లు తమ పుట్టిళ్లకు వెళ్లి అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించగా వారు కానుకలు అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ తన సోదరులకు రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. ఘట్‌కేసర్, ఎన్ఎఫ్‌సీనగర్, చౌదరిగూడ, ఎదులాబాద్, కొండాపూర్, ఘణాపూర్, వెం కటాపూర్, వెంకటాద్రిటౌన్‌షిప్, మర్రిపల్లిగూడ, మాధా రం గ్రామాల్లో రక్షాబంధన్ ఘనంగా జరుపుకున్నారు. ఘ ట్‌కేసర్ పట్టణంలో రాఖీలు, మిఠాయిల అమ్మకాలు జోరుగా జరిగాయి. రాఖీ పండుగ సందర్భంగా మహిళల ప్రయాణంతో ఆర్టీసీ బస్సులు కిటకిటలాడాయి. జాతీయ రహదారిపై వాహనాల రద్దీ విపరీతంగా నెలకొంది.

శామీర్‌పేట ఉమ్మడి మండలంలో..

శామీర్‌పేట, ఆగస్టు 19, ప్రభాతవార్త

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు రాఖీ పండుగను ఘనంగ జరుపుకున్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలో, మూడుచింతలపల్లి మండలంలో, తూంకుంట మున్సిపాల్టీలోని ఆయా ప్రాంతాల వివిధ గ్రామాల్లో ప్రజలు రాఖీ పండుగను సాంప్రదాయబద్దంగ ఘనంగ జరుపుకున్నారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు సోదర,సోదరీ బంధాలతో రాఖీలు కట్టుకుని ప్రేమ ఆప్యాయతలను పంచుకున్నారు. రాఖీ పండుగ అన్నా చెల్లెలు, అక్కా తమ్ముడు బంధానికి ప్రతీక రక్షా బంధన్ రాఖీ పండుగా భావించి పండుగను ప్రతిఏటా ఘనంగ జరుపుకోవటం జరుగుతుంది. రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకు న్నారు. ప్రేమకు ప్రతిరూపంగా అపురూపమైన వేడుక రాఖీ పండుగ అని సంతోషంతో రాఖీ పండుగను ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, సిబ్బంది,గ్రామాల ప్రజలు రాఖీ పండుగను సంతోషంగ జరుపుకున్నారు.

మాడ్గులలో ఘనంగా రక్షబంధన్

మాడ్గుల,ఆగష్టు19,ప్రభాతవార్త: అన్నా చెల్లల్ల అనురాగం భంధం మరింత బలపడే రోజు..అమ్మ చూపించే ప్రేమ, నాన్న కనబరిచే భద్రత కలిపి ప్రతిబింబించే రూపం అన్న. మాడ్గుల మండంలోని వివిధ గ్రామాలలో అన్న, చెల్లలు,అక్క తమ్ముడులు రాఖీలు కట్టుకుని తమ అప్యా యతలు చాటుకున్నారు.

సోదరులకు రాఖీ కడుతున్న ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

కంటం కృష్ణారెడ్డికి రాఖీ కడుతున్న మాజీ ఎంపిటిసి మంజుల సోదరుడు

అన్నలకు రాఖీలు కడుతున్న చెల్లెలు

ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేస్తున్న గుజ్జరి ప్రవీణ్‌దంపతులు

సోదరులకు రాఖీ కడుతున్న సోదరి

అన్నలకు రాఖీలు కడుతున్న చెల్లెలు

అంకుశాపూర్‌లో చిన్నారి పాప తన అన్నకు రాఖీ కడుతున్న దృశ్యం

యజ్ఞం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

కోట్‌పల్లి మండలంలో రాఖీ పండుగ వేడుకలు

కోట్‌పల్లి ఆగస్టు, 19 ప్రభాతవార్త; మండలంలో ఘనం గా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మోత్కుపల్లి, నాగసాన్‌పల్లి, రాంపూర్, జిన్నారం, కరీంపూర్, బార్వాడ్, తదితర గ్రామాలల్లో సోమవారం రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయానే ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసి పండుగ వేడుకలు జరుపుకున్నారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పండుగ రాఖీ పండుగ అన్న చెల్లెలు,తమ్ముడు అక్కక, అనుబంధానికి గుర్తుగా ప్రత్యేక గుర్తుగా రాఖీ పండుగ చెప్పుకుంటారు. అన్న చెల్లెలు, అన్న తమ్ముడులకు రాఖీ లు కట్టారు. అన్నా చెల్లెలకు, అక్కాలకు పేగు బంధం ప్రేమను రాగాలకు పెంచే రోజు రాఖీ పండుగ ఈ పండుగ రోజున అన్నా తమ్ముల్లు, అక్కా చెల్లలుకి జీవిత కాలం ఒకరికి ఒక్కరు రక్షణగా కవచంతో భరోసా ఇచ్చుకునే పండుగే రక్షాబంధన్..ఇంటి ఆడబిడ్డలకు ఎంతటి కష్టం వచ్చిన నేనున్నాను అని ధైర్యం ఇచ్చి తన కష్టాన్ని క్షణంలో మరిపించే పదం అన్నా తమ్ముడు, అమ్మ పంచిన ప్రేమతో అన్ని సమ యాల్లో అండగా నిలిచి తల్లిలా మంచి కోరేది మన అక్క చెల్లెలు.. అలా ఏనుగు అంత ధైర్యం ఇచ్చే ప్రతి అన్న తమ్ముడుకి అలాగే తల్లిలా అన్నా తమ్ముడులకు అలాగే తన ప్రేమను పంచుతూ వారి మంచిని కోరే చెల్లెలకు అక్కలకు శుభాకాంక్షలు తెలుపుకోని స్వీట్‌లు తినిపించు కున్నారు.

మోత్కుపల్లి గ్రామంలో తమ్ముడుకి రాఖీ కడుతున్న అక్క

అన్నకు రాఖీ కడుతున్న చెల్లి

మొక్కలు నాటుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ అన్నోజిగూడ యాదాద్రి ఆక్సిజన్ పార్కు వద్ద వనమహోత్సవం కార్యక్ర మంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు మంచి వాతా వరణం అందించడానికి మొక్కలను నాటి పెంచాల్సిన బాధ్యత మున్సి పల్ ప్రజలందరిపై ఉందని అన్నారు. పార్కులో టెకోమో, కార్టూన్స్, మినిఒక్సీర, షోప్లాంట్స్ అనే 4 రకాల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు సూపర్‌వైజర్ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లికార్జున ఖర్గేను కలిసిన కాంగ్రెస్ నేత

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 19,ప్రభాతవార్త : ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గెన్ సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు, ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్‌గౌడ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాతో పాటు నియోజకవర్గ పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నట్లు చక్రధర్‌గౌడ్ తెలిపారు.

సినారే పురస్కారం రావడం అభినందనీయం

ఆర్‌బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: పెద్దేముల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న గజల్ కవి ద్యావరి నరేం దర్‌రెడ్డికి డాక్టర్ సి.నారాయన్‌రెడ్డి సాహిత్య పురస్కారం అవార్డు లభించడం అభినందనీయమని ఆర్‌బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ద్యావరి నరేందర్‌రెడ్డిని వారి నివాసంలో పూలమాల లు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బి.శ్రీనివా స్‌రెడ్డి మాట్లాడుతూ మునుముందు ద్యావరి నరేందర్‌రెడ్డి మరిన్ని అవార్డు లు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమి టి వైస్ చైర్మెన్ సాయిని నారాయన్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు డివై నర్సి ములు, యువనాయకులు రుద్రారం పి. మహిపాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, విద్యావేత్త పెరుమాళ్ళ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో మైసమ్మ బోనాలు

కొందుర్గు, ఆగస్టు 19, (ప్రభాతవార్త) : గ్రామ దేవత అయిన మండల కేంద్రంలోని మాలకిష్టమైసమ్మ దేవతకు భక్తి శ్రద్దలతో ఘనంగా బోనాలను సమర్పించారు. సోమవారం నాడు సాయంత్రం గ్రామంలోని పలు వీధులలో తయారు చేసిన బోనాలను డప్పు వాయిద్యాలు ముందర మహిలు వాటిని ఎత్తుకొని ర్యాలీగా రాగా వచ్చి అమ్మవారి దేవాలయం ము

ఎమ్మెల్యే కసిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న వెంకటయ్య

ఎమ్మెల్యే కసిరెడ్డికి ఆహ్వానం

ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త: ఆమనగల్లు సురసముద్రం చెరువు కట్ట మైసమ్మ దేవాలయంలో ఈనెల 21 నుండి 23వరకు జరగనున్న విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా కోరుతూ ఆలయ చైర్మన్ మొక్తాల వెంకటయ్య సోమవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. కమిటీ మెంబర్ సభ్యులతో కలిసి వెళ్ళి హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో కసిరెడ్డిని కలుసుకుని ఆహ్వానించారు. మూడురోజుల పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు కార్యక్రమ వివరాలు వెళ్ళడించారు. కార్యక్రమంలో మొక్తాల చిన్న వెంకటయ్య, ఎర్రవోలు మహేశ్, శ్రీశైలం, మాజీ వార్డు సభ్యుడు రాజు తదితరులు ఉన్నారు.

గౌరారంను పంచాయతీగా ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గౌరారం ప్రజలు

ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆకుతోటపల్లి పంచాయతీ పరిధిలోని గౌరారం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆగ్రామానికి చెందిన పలువురులు కోరారు. సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలుసుకుని పంచాయతీ ఏర్పాటు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఆకుతోటపల్లి పంచాయతీ క్రింద ఉన్న గౌరారం పంచాయతీగా మార్చేందుకు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీకి అవసరమైన అన్ని వసతులు గౌరారం గ్రామంలో ఉన్నాయని, 507 నివాసాలు, జనాభా కల్గి ఉందని, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ, రేషన్‌షాపు, పోలింగ్ బూత్ వంటి వసతులు ఉన్నాయన్నారు.కాగా పంచాయతీ సేవలు పొందేందుకు కిలోమీటర్లు ప్రయాణంతో ఆకుతోటపల్లి గ్రామానికి వెళ్ళి పొందవలసి వస్తుందన్నారు. చాలా ఏళ్ళుగా గౌరారంను ప్రత్యేక పంచాయతీ చేయాలని డిమాండ్ ఉందని, అందుకు గతంలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఎంపీడీఓ కార్యాలయంలో కూడా అందజేసినట్లు వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి గౌరారం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రం అందజేయగా, అందుకు ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో చిటుగోరి సీతారాంరావు, నిట్ట కొండల్, జగన్, మైపాల్‌రెడ్డి, శ్రీనివాసరావు, ప్రశాంత్‌రెడ్డి, రాఘవేందర్, భూపతిరెడ్డి, సరేందర్‌రావు, వీరేశ్, వెంకట్‌రెడ్డి, మహేశ్, శివ తదితరులు ఉన్నారు.

మహిళా మృతి.. ఆర్థిక సాయం అందజేత

తలకొండపల్లి,ఆగస్టు 19, ప్రభాతవార్త తలకొండపల్లి మండల పరిధిలోని మొదక్‌పల్లి గ్రామానికి చెందిన అక్కల రామచంద్రమ్మ అనే మహిళ శనివారం రాత్రి మృతి చెందింది. ఇటీవల అనార్యోగానికి గురైన రామచంద్రమ్మను శనివారం సాయంత్రం చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో డాక్టర్లు ధర్నా చేస్తుండడంతో రామచంద్రమ్మ కు చికిత్స చేయలేకపోయారు. దీంతో రామచంద్రమ్మ చికిత్స చేయకుండానే మృతి చెందింది.ఆదివారం మెదక్‌పల్లి గ్రామంలో వారింటింలో రామచం ద్రమ్మ భర్త అక్కల అంజయ్యను పరామర్శించి ధైర్య చెప్పారు. ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు దరువులు శంకర్ వ్యక్తిగతంగా 2000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సానమౌని నరేష్ మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మార్చే మల్లయ్య నాయుకులు దరువుల పాండు దుర్గాపురం రవి పాల్గొన్నారు.

బిజెపి నాయకుడు శానమోని పాండు తండ్రి మృతి

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఓబిసి జాతీయ కమిషన్ సభ్యుడు ఆచారి

తలకొండపల్లి,ఆగస్టు 19, ప్రభాతవార్త తలకొండపల్లి గ్రామం శానమోని చంద్రయ్య ముదిరాజ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఓబిసి జాతీయ కమిషన్ సభ్యులు ఆచారి విచ్చేసి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

తలకొండపల్లిలో ఫొటో గ్రఫీ దినోత్సవం

తలకొండపల్లి,ఆగస్టు 19, ప్రభాతవార్త రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలకేంద్రంలో ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఫోటో గ్రఫీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రఫీ మండల అధ్యక్షుడు నరసింహ, ఉపాధ్యక్షులు మధు ప్రధాన కార్యదర్శి మహేష్ కోశాధికారి రమేష్ విజయ్ గౌరవ సభ్యులు కలేశేఖర్ శీను రావుఫ్ శ్రీకాంత్ కిరణ్ తరుణ్ వేణు గిరి సాయి మహేష్ చెన్న కేశవులు పాల్గొన్నారు.

21న పోలీసు ప్రధాన కార్యాలయంలో వాహనాల వేలం

-మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:

పోలీస్ స్టేషన్లలో యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు, గుర్తు తెలియని వాహనాలు స్క్రాప్‌గా వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆయా పోలీస్ స్టేషన్లలో యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు, గుర్తు తెలియని వాహనాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

గౌడ కార్మిక సంఘం అధ్యక్షుడు లాలికోట రాములుగౌడ్

విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కడ్తాల్,ఆగష్టు 19 ప్రభాతవార్త : పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఎంతో కృషి చేశాడని ఆయన సేవలు చిరస్మర ణీయమని చరికొండ గౌడ కార్మిక సంఘం 1581 అధ్యక్షుడు లాలికోట రాములుగౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో లాలికోట రాములుగౌడ్ అధ్యక్షతన గౌడ కల్లుగీ కార్మికులు సమావేశమ య్యారు. గౌడ కల్లుగీత కార్మికుల సమస్యలపై చర్చించారు. గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆర్థికంగా చేయూతనందించాలని గీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదామని అన్నారు. అంతకు ముందు గౌడ కార్మిక సంఘం నాయకులు సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఆదివారం సర్దార్ పాపన్నగౌడ్ 374 జయంతి వేడుకలను పురస్కరించుకుని పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణకు విచ్చేసి కార్యక్ర మాన్ని జయప్రదం చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిజెపి నాయకులు ఆచారి నాయకులు లాలికోట నర్సిం హగౌడ్, మాజీ ఎంపిటిసి రాములుగౌడ్‌లకు గౌడ కార్మిక సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శులు యాదయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, కార్యదర్శులు అంజయ్యగౌడ్, యాదయ్యగౌడ్, కోశాధికారి పెద్ద చంద్రయ్యగౌడ్, కార్యవర్గ సభ్య లు నర్సింహగౌడ్, వెంకటయ్యగౌడ్, సత్తయ్యగౌడ్, కార్మిక సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ముచ్చమంగౌడ్, నాయకులు జంగయ్యగౌడ్, ముత్యాలుగౌడ్, పెద్దయ్య, బాలయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్ ఉన్నారు.

ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయం వద్ద ముఖద్వార గాలిగోపురం పున:నిర్మాణంకు జరిగిన భూమి పూజ జరిగిన దృశ్యం

ముఖద్వార గాలిగోపురం పున:నిర్మాణానికి భూమి పూజ

శామీర్‌పేట, ఆగస్టు 19, ప్రభాతవార్త ఉద్దెమర్రిలోని శ్రీఅక్కన్న,మాదన్నలు నిర్మించిన శ్రీవిష్ణు,శివాలయం వద్ద ముఖద్వార గాలిగోపురం పున:నిర్మాణం కొరకు భూమి పూజా కార్యక్రమం జరిగింది. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలోని శ్రీవిష్ణు,శివాలయంలో ముఖద్వార గాలిగోపురం పున నిర్మాణం కొరకు ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీకంచి పీఠాధిశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీ వారి,శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిశ్వరులు మాదవనంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ముఖద్వార గాలిగోపుర పుననిర్మాణం కొరకు శ్రీవిష్ణు,శివాలయం వద్ద భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఈ ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీవిష్ణు ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామికి, శివాలయంలో శ్రీభవానిరామలింగేవ్వరస్వామికి అభిషేక పూజా కార్యక్రమాలను దేవాలయ అర్చకులు తీగుళ్ల మాదవశర్మ నిర్వహించారు. దేవాలయ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరి, కంచిపీఠాధిపతి స్వామి వారి శిష్య బృందం కొమ్ము దక్షిణమూర్తి, కొండపల్లి నాగేశ్వరస్వామి, ధర్మకర్తలు బూడిది రవీందర్‌గౌడ్, బురిగళ్ల రమేశ్, గ్రామ మాజీ సర్పంచులు దోసకాలయ వెంకటేశ, పట్ట బాల్‌నర్సింహ్మ, నాయకులు ఎన్.విష్ణుగౌడ్, బలరాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌చారి, ప్రసాద్, నర్సింలు, శేఖర్, ఉద్దెమర్రి,ఉషార్‌పల్లి గ్రామాలకు చెందిన పలువురు భక్తులు, నగరం నుంచి పలువురు భక్తులు పాల్గొన్నారు.

వోకేసనల్ కోర్సుల్లో చేరేందుకు నేడే చివరి తేదీ

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాత వార్త: తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ఇంటర్ కళాశాల యందు వోకేషనల్ కోర్సుల్లో చేరేందుకు స్పాట్ ఆడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ బ్రాంచి (ఏదులాబాద్ కైట్ ఇంజినీరింగ్ కళాశాలలో) ప్రిన్సిపల్ బి. వేణుగోపాల్ సోమవారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 వ తేదిన కళాశాల ఆవరణలో ఉదయం 11 గంటలకు స్మాట్ ఆడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వోకేషనల్ కోర్సులు టీ అండ్ హెచ్ఎం, ఎంఎల్‌టీలకు గాను ఖాళీగా ఉన్న కోర్సులకు స్మాట్ ఆడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మొదటి ప్రయ త్నంలోనే 2024 మార్చిలో జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ విద్యార్థులకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. అర్హత కల్గి ఆసక్తి కల్గిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ప్రకటించిన సమయంలో హాజరుకావాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడు బాల్‌రాజ్ మృతి

బాల్‌రాజ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

షాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండు బాల్‌రాజ్(78) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. షాబాద్‌లోని దండు బాల్‌రాజ్ ఇంటికి చేవెళ్ల కాలె యాదయ్య, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీంభరత్ చేరుకునని మృతునికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్‌పార్టీకి ఎనలేని సేవలు అందించిన బాలరాజ్ మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. మృదుస్వభావి, అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి అకస్మాత్తుగా చనిపోవడం చాలా బాధగా ఉందన్నారు. మృతున్ని కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, నాయకులు రాజేందర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, దండు రాహుల్‌గుప్తా, రవీందర్‌నాయక్, కమ్మరి శ్రీను తదితరులు ఉన్నారు.

మల్లారెడ్డిగూడలో ఘనంగా పోచమ్మ బోనాలు

బోనాల వేడుకల్లో పోతురాజులు, భక్తులు

షాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త : పోచమ్మ బోనాలు సందర్భంగా షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పోచమ్మ ఆలయం వద్ద స్వామివారి కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం బోనాల ఊరేగింపు ప్రారంభమైంది. శివసత్తుల పునాకాలతో, పోతురాజుల విన్యాసాలతో, యువకులు కేరింతలతో ఘనంగా బోనాలు ఊరేగింపు జరిగింది. గ్రామస్థులంతా పోచమ్మ తల్లి ఊరువాడ చల్లగా చూడు స్వామి, వర్షాలు కురిపించి ప్రజలను సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడు తల్లి అంటూ అంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్,నాయకులు, భక్తులు తదితరులు ఉన్నారు.

భారత్ బంద్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాలమహానాడు నేతలు

భారత్ బంద్‌ను విజయవంతం చేద్దాం

మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాల

షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) : ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పైన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని అందుకు నిరసనగా ప్రజా సంఘాల పిలుపు మేరకు ఈనెల 21న భారత్ బంద్ నిర్వహిస్తున్నామని, బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్‌మాల పిలుపునిచ్చారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక అర్ అండ్ బి గెస్ట్‌హౌస్ సమీపంలో మాల మహానాడు ఆధ్వర్యంలో బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై వచ్చిన తీర్పు రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు, రిజర్వేషన్లను క్రమంగా తొలగించేందుకు పన్నిన కుట్ర అని, రాజ్యాంగాన్ని బలహీన పరిచి రిజర్వేషన్లు తొలగించి ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా సామాజికంగా అణిచివేసే కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. అంబేద్కర్ వాదులందరూ ఐక్యతతో తిప్పి కొడదామని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వార మనకు కల్పించిన హక్కులను కాపాడుకుందామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును దేశ వ్యాప్తంగా ఉన్న దళిత గిరిజన సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. అందులో భాగంగానే ఈనెల 21న భీమ్‌సేన, ట్రైబర్ ఆర్మీ ప్రజా సంఘాలు భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయని, ఈ బంద్‌కు మద్దతు ఇస్తూ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న మాల సమాజం తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు వినోద్, శేఖర్, కేశవులు, మూర్తి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ప్రాణాలు పోతున్నా.. వాగులపై వంతెనలు నిర్మించరా?

ఈవగుదాటేదెలా, నిన్నకురి వర్షానికి పొంగిపొరలుతున్న వాగు

మర్పల్లి అగస్టు 19 ప్రభాతవార్త : మర్పల్లి మండలంలోని పలు ప్రమాదకరమైన వాగుల్లో ప్రాణాలు పోతున్న వాగులపై వంతెనలు నిర్మించడంలో ఆధికారులు నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు మండలంలోని సిరిపూరం,వీర్లపల్లి,రావులపల్లి, కుడుగుంట, గురంగట్టు,వాగులపై ఎత్తైన వంతెనలు లేకపోవడంతో భారివర్షాలు కురిచినప్పుడు వాగులు ప్రమాదకరంగా మారుతు ప్రాణాలు బలికోంటున్నాయి.గత రెండు సంవత్సరాల క్రితం 30 జులై 2021 రోజు మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో మొమిన్ పెట్ మండంలలో పెండ్లి విందులు ముగించుకొని మర్పల్లి మండలంలోని వరుని గ్రామమైన రావులపిల్లి తిరిగి వస్తున్న పెండ్లి కారు రాగులపల్లి వాగులో కొట్టుకుపోగా పెండ్లి కూతురుతో పాటు మరో ఇద్దరు మృత్యువాత పడ్డారు.అధికారులు,ప్రజా ప్రతినిదులు,పోలీసులు, మూడు రోజులపాటు శ్రమించి మృతువులను వెలికి తీశారు.ముందు ముందు ఇలాంటి సంగటనలు జరుగ కుండా వంతెనలు నిర్మిస్తామని పలువురు నాయకులు అన్న సంవత్సరాలు గడుస్తున్న పలితం లేకుండ పోతుంది. చేతులు కాలినప్పుడు ఆకులు పట్టుకోవడం అన్నచందనంగా,ప్రమాదాలు జరిగిన్నప్పుడై వాగ్దానాలు చేయడం వాటిని గాలికి వదిలేయడం సర్వసాధాణమైపోయిందని పలువురు అంటున్నారు.మండలంలోని గురంగట్టు తాండాలో గతంలో ఆటో కోటుకుపోగా వరద ప్రహాంలో కొట్టుకుపోయి మహిళ మృతి చెందింది.తాండాకు పోవలంటే మరోదారి తేవపోవడంతో ప్రణాలను అరచేతిలో పెట్టుకొని వాగు దాటుతున్నారు.సిరిపూరం వాగులో గతంలోపలువుపు కొట్టుకుపోయి తృట్టిలో ప్రాణాలతో బయటపడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి.వాగులు వచ్చినప్పుడు వగుల వద్ద పోలీసులను కాపల ఉంచేకన్నా మండలంలోని పలు ప్రమాదకరమైన వాగులపై వంతెనలు నిర్మించి శాశ్వతంగా ప్రాణనివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

- తెలంగాణ బెంగాలీ సంఘాలు డిమాండ్

చార్మినార్,ఆగష్టు 19 ప్రభాతవార్త : కోలకతా ఆర్‌జికర్ మెడికల్ కళాశాల పీజీ వైద్యురాలి హత్యాచారం ఘటనకు సంబంధించిన దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ డిమాండ్ చేశారు. కొలకతా ఆర్‌జికర్ మెడికల్ కళాశాల పీజీ వైద్యురాలి హత్యాచారం ఘటనను నిరసిస్తూ సోమవారం తెలంగాణ బెంగాలీ సమితితో పాటు పద్నాలుగు బెంగాలీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పాతబస్తీలో నిరసన వ్యక్తం చేయటంతో పాటు కొవొత్తుల ప్రదర్శన జరిగింది.ఈ సందర్భంగా దీపాంకర్ పాల్ మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చేలాపుర,గుల్జారాహౌస్, మదీనా,హైకోర్టు, గాయత్రీ భవన్ ప్రాంతాలలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన కొనసాగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ బెంగాలీ సమితి ప్రతినిధులు దీపాంకర్ పాల్, మంజిరా నస్కర్,పలు బెంగాలీ యూనియన్‌ల ప్రతినిధులు శంభురాయ్, మానస, ఉత్తమ్ మండల్,హిమాన్స్, బాబూలాల్,నబో, ఉత్తమ్‌తో పాటు పెద్ద ఎత్తున ఘాన్సీ బజార్ డివిజన్‌కు చెందిన బెంగాలీ మహిళలు పాల్గొన్నారు.

రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన సిఎల్ శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి,ఆగస్టు 19, ప్రభాతవార్త బిఆర్ఎస్ పార్టీ సీనియన్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్‌కు రక్షాబంధన్ సందర్భంగా వారి సోదరి మాధవి రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ సోదర సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే కశిరెడ్డికి రాఖీ కట్టిన సోదరి

తలకొండపల్లి,ఆగస్టు 19, ప్రభాతవార్త రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డికి ఆయన నివాసంలో సోదరి శ్రీమతి రామేశ్వరమ్మ రాఖీ కట్టి మిఠాయి తినిపించి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సతీమణి మాధవి కుమారుడు కృష్ణ వంశీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సెంటర్‌ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ యూత్ ఎంపవర్‌మెంట్ ఆన్ ఎడబ్ల్యుఎస్ క్లౌడ్ ఆర్కిటెక్ ప్రారంభం

సదస్సును జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డైరక్టర్ సీవీ.క్రిష్ణారెడ్డి, ఐసీటీ అకాడమీ హెడ్ గోపాల్

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో బిటెక్ సీఎస్ఈ, ఎఎంఎల్, డాటా సైన్స్ అండ్ ఐటీ 4వ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ యూత్ ఎంపవర్‌మెంట్ ఆన్ ఎడబ్ల్యుఎస్ క్లౌడ్ ఆర్కిటెక్‌ను ఘనంగా ప్రారంభినట్లు కళాశాల డైరక్టర్ డాక్టర్ సీవీ. క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఐసీటీ అకాడమీ స్టేట్ హెడ్ బి.గోపాల్ పాల్గొన్నారు. కళాశాల డైరక్టర్ సీవీ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరారు. విద్యార్థులకు సర్వీసెస్ కంప్యూటింగ్/లంబ ఫంక్షన్స్ అండ్ అమెజాన్ వెబ్ సర్వీసెస్‌పై శిక్షణ ఇస్తామని ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ రామేశ్వరయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ జి.జనార్దనరాజు, టీపీఓ కె.శ్రీకాంత్, ఐసీటీ సమన్వయకర్త డాక్టర్ శ్రీహారిరాజు, ఐసీటీ మెంటర్ సిహెచ్.రమ్య, ఎన్.సమత తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ ఉత్సవ సమితి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్‌గా రామతీర్థ

శశిధర్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న రామతీర్థ

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా గుండ్ల రామతీర్థ నియమితులయ్యారు. ఈమేరకు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ చేతుల మీదుగా ఆయన నియామకపత్ర ం అందుకున్నారు. వినాయక ఉత్సవాలలో ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన రామతీర్థ అందిస్తున్న భక్తి, ఆధ్మాత్మిక, సాంస్కృతిక సేవలను గుర్తించి మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆలె భాస్కర్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమన్వయకర్త నాయిని బుచ్చిరెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యులు ఇంద్రాల రమేశ్, గణేశ్ ఉత్సవ సమితి నాయకులు పాల్గొన్నారు.

నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వైద్య శిభిరంలో పరీక్షలు చేయించుకుంటున్న చైర్‌పర్సన్ పావని

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. పల్లె దవాఖానా ఆవరణలో నిర్వహించిన శిభిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వెంకటాపూర్‌లోని నీలిమ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది రోగులకు బీపీ, షుగర్, సాధారణ వైద్య పరీక్షలు జరిపి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. నీలిమ ఆసుపత్రి ద్వారా పేదలకు 50 శాతం రాయితీపై ఆరోగ్య కార్డులను అందజేశారు. ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో నీలిమ ఆసుపత్రి సీఓఓ ఎస్.నీలిమ, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, డాక్టర్లు శి, చిన్న ఒబుపప్ప, నర్సులు చంద్ర, దీప్తి, మధ